ప్రజాజ్యోతి
కరీంనగర్
రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి
మంగళవారం 4 ఆగస్టు 2026 | www.prajajyothinews.com | పేజీలు :10

## తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పెద్ది వెంకటేష్





# స్థానిక యువతకు ఉపాధి కల్పించే అభివృద్ధి, పెట్టుబడులే ప్రభుత్వ లక్ష్యం

- పరిశ్రమలకు అవసరమైన విద్యుత్, నీరు, మౌలిక వసతులు ప్రభుత్వం కల్పిస్తుం
- అభివృద్ధి పనులు నాణ్యతతో, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసన వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

మంథని, ఆగస్టు 03 (ప్రజాజ్యోతి): ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడంతో పాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు సృష్టించే అభివృద్ధి కార్యక్రమాలను నాణ్యతతో, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసన వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. సోమవారం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి మంథని పట్టణంలో విస్తృతంగా పర్యటించారు. పర్యటనలో భాగంగా శివకిరణ్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన 'మన ఊరు--మన కోచింగ్ సెంటర్' ఉచిత కానిస్టేబుల్, ఎస్సై కోచింగ్ సెంటర్‌ను ప్రారంభించారు. అనంతరం ఎస్ఎల్‌బీ గార్డెన్‌లో టీ వర్క్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన పాఠశాల విద్యార్థుల

# విద్యార్థులు శ్రద్ధగా చదువుకోవాలి

- ప్రతి పాఠ్యాంశంపై పట్టు సాధించాలి
- విరామ సమయంలో ఆటలు ఆడాలి
- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
- సిరిసిల్ల అర్బన్ రెసిడెన్షియల్ విద్యాలయంలో ఆకస్మిక తనిఖీ



# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

-: అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు

-ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించిన అదనపు కలెక్టర్



పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు 03 ప్రజా జ్యోతి;అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ బి.




# ప్రతి మండలంలో నాణ్యమైన విద్య అందేలా ఎంఈఓలు నాయకత్వం వహించాలి :

# తల్లిపాలు బిడ్డకు అమూల్యమైన వరం



గంభీరావుపేట ఆగస్టు 3 (ప్రజా జ్యోతి): ప్రతి సంవత్సరం ఆగస్టు నెలలో ఒకటవ తేదీ నుండి 7వ తేదీ వరకు జరిగే ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా సోమవారం గంభీరావుపేట మండలంలోని నాగంపేట, గోరంటాల గ్రామపంచాయతీలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ మద్దుల రాజిరెడ్డి పాల్గొని కార్యక్రమంలో తల్లులను ఉద్దేశించి ఇప్పటి బాలురే రేపటి భావి పౌరులు కావున అధికారులు చెప్పిన సూచనలు పాటించి బిడ్డ పుట్టిన గంటలోపు ముర్రుపాలు, 6 నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని అలాగే అంగన్వాడి కేంద్రాలలో ఇచ్చే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలనీ అన్నారు. కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ జి కళావతి తల్లిపాల ప్రాముఖ్యత గురించి తల్లిపాల వలన కలిగే లాభాలు తల్లిపాలు ఇవ్వకుండా పోత పాలు పట్టడం వలన కలిగే నష్టాల గురించి తల్లుల ఉద్దేశించి చెప్పడం జరిగింది బిడ్డ పుట్టిన గంటలోపు ముర్రుపాలు పట్టాలని పాలు త్రాగడం వలన రాబోయే రోజుల్లో ఎలాంటి వ్యాధి బారిన పడకుండా కాపాడుతుందని బిడ్డ పుట్టిన వెంటనే పాలు పట్టడం రోగ నిరోధక శక్తి పెరుగుతుందని, ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ జి. కళావతి ఏఎన్ఎంజ్యోతి, ,అంగన్వాడీ టీచర్స్, ఆశాలు మరియు తల్లులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బదనకల్ గ్రామంలో ఇంటింటికి మొక్కల పంపిణీ

## –ప్రతి కుటుంబం ఒక మొక్కను పెంచాలని
## – సర్పంచ్ చిగురు నరేష్ పిలుపు

ముస్తాబాద్, ఆగస్టు 3 (ప్రజా జ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లా, ముస్తాబాద్ మండలం, బదనకల్ గ్రామంలో సోమవారం రోజు పర్యావరణ పరిరక్షణతో పాటు గ్రామాన్ని పచ్చదనంతో నింపే లక్ష్యంగా ఇంటింటికి మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని ప్రతి కుటుంబానికి మొక్కలను అందజేస్తూ వాటిని తప్పనిసరిగా నాటి సంరక్షించాలని గ్రామ సర్పంచ్ చిగురు నరేష్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఈరోజు మనం నాటే ప్రతి మొక్క రేపటి తరాలకు జీవనాధారంగా నిలుస్తుంది. చెట్లు మనకు స్వచ్ఛమైన గాలిని, సమృద్ధిగా ఆక్సిజన్‌ను అందించి ఆరోగ్యాన్ని కాపాడటమే కాకుండా పర్యావరణ సమతుల్యతను కూడా కాపాడుతాయి. అందువల్ల ప్రతి ఒక్కరూ మొక్కలను నాటడమే కాకుండా వాటిని బాధ్యతగా సంరక్షించాలి. మన ప్రాణాలను కాపాడే వృక్షాలను మనం కూడా ప్రేమతో కాపాడుకోవాలి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ



యువత ఉత్సాహంగా పాల్గొనడం ఎంతో ఆనందాన్ని కలిగించిందని సర్పంచ్ తెలిపారు. యువకులు ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుండి పాల్గొంటూ గ్రామాభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామ ప్రజలు కూడా మొక్కలను సంతోషంగా స్వీకరించి, వాటిని ఇంటి ఆవరణలో నాటి సంరక్షిస్తామని హామీ ఇచ్చారు. ప్రతి ఇంటి వద్ద ఒక మొక్క పెరిగితే గ్రామం మొత్తం పచ్చదనంతో కళకళలాడుతుందని, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పలువురు అభిప్రాయపడ్డా ు."ఇంటింటికి మొక్కలు నాటుదాం... మన ఆరోగ్యాన్ని కాపాడ ుకుందాం... మన భావితరాలకు స్వచ్ఛమైన ఆక్సిజన్‌ను అందిద్దాం."

# విద్యార్థులు శ్రద్ధగా చదువుకోవాలి

- ప్రతి పాఠ్యాంశంపై పట్టు సాధించాలి
- విరామ సమయంలో ఆటలు ఆడాలి
- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
- సిరిసిల్ల అర్బన్ రెసిడెన్షియల్ విద్యాలయంలో ఆకస్మిక తనిఖీ





రాజన్న సిరిసిల్ల ప్రతినిధి ఆగస్టు -03( ప్రజాజ్యోతి) విద్యార్థులు శ్రద్ధగా చదువుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. సిరిసిల్ల పట్టణంలోని అర్బన్ రెసిడెన్షియల్ విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టోర్ రూమ్ లో బియ్యం, పప్పులు, గుడ్లు ఇతర నిలువ పదార్థాలను పరిశీలించారు. ఉపాధ్యాయులు, సిబ్బంది హాజరుపై ఆరా తీశారు. తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం భోజనం పెడుతున్నారా? అని అడిగి తెలుసుకున్నారు. సైన్స్ పాఠ్యాంశానికి సంబంధించిన పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని, చదువుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. ప్రతి సబ్జెక్టులోని అన్ని పాఠ్యాంశాలపై పట్టు సాధించాలని పేర్కొన్నారు. ఇప్పుడు ప్రణాళిక ప్రకారం చదివితే భవిష్యత్తు లో ఎంతో మేలు చేస్తుందని వివరించారు. విరామ సమయంలో విద్యార్థులు ఆటలు ఆడాలని సూచించారు.

# గురుకుల బాలికల పాఠశాలలో



# నూతన పేరెంట్స్ కమిటీ ఏర్పాటు

చొప్పదండి, ఆగస్టు 3 (ప్రజా జ్యోతి): చొప్పదండి లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలలో నూతన పేరెంట్స్ కమిటీని ఏర్పాటు చేశారు. సంబోజి సునీల్ ను పేరెంట్స్ కమిటీ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్ సంబోజి సునీల్ మాట్లాడుతూ కమిటీ సభ్యులందరికీ అభినందనలు తెలియజేశారు. పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల సమగ్ర ప్రగతి కోసం సమర్థవంతంగా పనిచేస్తానని, పాఠశాల యాజమాన్యంతో, విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వైస్ ప్రిన్సిపల్ ఎల్.స్వాతి, పి. దీప్తి, కమిటీ సభ్యులు పాముల రమణ, సత్తయ్య, సునీత, పిట్ట భూమయ్య, రాజేష్,



గంగయ్య, చిరంజీవి, రజిత, ప్రవీణ్, మునిందర్, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## గొట్టం మల్లయ్య జయంతి.. సేవా కార్యక్రమాలు

సుల్తానాబాద్: ఆగస్టు 3 (ప్రజా జ్యోతి) దివంగత గొట్టం మల్లయ్య జయంతి సందర్భంగా ఆయన కొడుకు గొట్టం మహేష్ సోమవారం పట్టణంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. 9వ వార్డులోని అంగన్‌వాడీ కేంద్రానికి సీలింగ్ ఫ్యాన్‌ను అందజేయగా, దర్గా వీధిలోని ఉర్దూ పాఠశాలకు రెండు సీలింగ్ ఫ్యాన్లు, రెండు ట్యూబ్‌లైట్లను బహూకరించారు. అనంతరం మానసిక వికలాంగుల పునరావాస కేంద్రంలో ఒక పూట మధ్యాహ్న భోజనాన్ని ఏర్పాటు చేసి, అక్కడి దివ్యాంగులకు స్వయంగా భోజనం వడ్డించారు. గొట్టం మల్లయ్య సేవా



స్ఫూర్తిని కొనసాగిస్తూ సమాజ సేవకు తమ వంతు కృషి చేస్తున్న కుటుంబ సభ్యులను పలువురు అభినందించారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, స్థానిక ప్రముఖులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## పాత బకాయిల బిల్లు చెల్లించలేదని బోర్ స్టార్టర్ తొలగింపు

కోనరావుపేట, ఆగస్టు.3 (ప్రజాజ్యోతి) కోన రావుపేట మం డలం మరిమడ్ల గ్రామంలో గ్రామ పంచాయతీ చెల్లించాల్సిన పాత బకాయిల బిల్లు దాదాపు లక్ష 30 వేల రూపాయల బిల్లు చెల్లించకపోవడంతో 5 వ వార్డులోని బోరు స్టార్టర్ను మాజీ సర్పంచ్ జింక పోచవ్వ, కుమారుడు జింక శ్రీనివాస్ తొలగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. గతంలో గ్రామంలో త్రాగునీటి సమస్యను పరిష్కరిం చేందుకు సొంత నిధులతో బోర్లు వేయించానని తెలిపారు.

# అర్హులైన జర్నలిస్టులు కు



# ఇళ్ల స్థలాల కేటాయించాలి

**వేములవాడ,ఆగస్టు,3:ప్రజాజ్యోతి.** వేములవాడ, టి.డబ్ల్యూ.జ.ఎఫ్,ప్రెస్క్లబ్,అధ్యక్షులు ,బొప్ప.బిక్షపతిఆధ్వర్యం లోరాజన్నసిరిసిల్లజిల్లాకలెక్టర్ఆఫీస్,లోప్రజావాణి,కార్యక్రమంలోకలెక్టర్,కుగత10సంవత్సరంలనుండిఇండ్లస్థలంగురించితిరుగుతున్నాముఅనితెలియజేసారు.గత ప్రభు త్వంలో కొంతమందికి మాత్రమే ఇండ్లస్థలాలు ఇచ్చారు .మిగతావారినివిస్మరించారనిఅన్నారు. అప్పటినుండిపలు మార్లువిజ్ఞప్తులు చేసిన ప్పటికీపట్టించుకున్నవారేకర ువయ్యారని అన్నారు.వేములవాడలోనిఅర్హులైనపాత్రికేయులందరికీఇళ్లస్థలాలుకేటాయించాలని వినపత్రముఅం దజేశారు. కలెక్టర్, ఆర్.డి.ఓ, వేములవాడఎంక్వయిరీచేసిఅర్హులైనవారినిగుర్తించాలనిఆదేశించారు .కార్యక్రమం లోగొల్లపల్లి.వేణు,సాదిక్, పాషా,కొప్పుల .ప్రసాద్ ,ఎం ఏ. రఫీక్,నం ˇకట్ల.మధు,షబ్బీర్,నడికట్ల.బిక్షపతి,అగుమట్ల మూర్తిరెడ్డి,తదితరులు పా ల్గొన్నారు

# విద్యార్థులకు టీ షర్ట్స్, టయ్ , బెల్టులు అందజేత



**ఇల్లంతకుంట ఆగస్టు 3 (ప్రజా జ్యోతి)**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం రేపాక ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ స్మార్ట్ సిటీ అధ్యక్షులు రొండ్ల ప్రభాకర్ రెడ్డి సోమవారం రోజు తన మనవరాలు ఇషాని రెడ్డి జన్మదినం సందర్భంగా 24 మంది విద్యార్థులకు టీషర్ట్స్, టయ్, బెల్టులు అందజేశారు .ఈ సందర్భంగా రొండ్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి వ్యక్తి తన పుటిన రోజు సందర్భంగా ఒక మొక్క నాటాలని, సూచించారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాతావరణ కాలుష్య రహిత సమాజానికి పాటు పడాలాన్నారు. అనంతరం గ్రామ సర్పంచ్ కాత మల్లేశం మాట్లాడుతూ పుట్టి పెరిగిన స్వంత గ్రామంలో రొండ్ల ప్రభాకర్ రెడ్డి సేవా మరియు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయితీ కార్యదర్శి ప్రవీణ్, ఉప సర్పంచ్ కోదాని మహేష్, లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ స్మార్ట్ సిటీ కార్యదర్శి కె. సదానందరెడ్డి, లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ స్మార్ట్ సిటీ సభ్యులు కె. నారాయణ, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు యం. స్రవంతి, రొండ్ల రాంరెడ్డి, రొండ్ల మల్లారెడ్డి, కొంకటి ఆంజనేయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

# అథ్లెటిక్స్‌లో ఐపీఎస్ విద్యార్థుల సత్తా..

## – రాష్ట్ర స్థాయికి ఏడుగురు ఎంపిక

**సుల్తానాబాద్, ఆగస్టు 3: (ప్రజా జ్యోతి)** పెద్దపల్లి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఎన్టీపీసీ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో సుల్తానాబాద్ పట్టణం లోని ఇండియన్ పబ్లిక్ పాఠశాల (ఐపీఎస్) విద్యార్థులు ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారు. అండర్-6 బాలబాలికల విభాగంలో రేష్మిక, ఆరుహీ, మోహన్ రావు, అండర్-8 బాలుర విభాగంలో శివాన్ష్, అండర్-10 బాలుర విభాగంలో శ్రేయన్ గౌడ్, సూర్య నంద, దేవాన్ష్ తమ తమ ఈవెంట్లలో మెడల్స్ సాధించి ఈనెల 7న హనుమకొండ లో జరిగే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారు. విద్యార్థుల ఈ విజయంపై పాఠశాల చైర్మన్ మాటేటి



సంజీవ్ కుమార్, ప్రిన్సిపాల్ కృష్ణప్రియ అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయిల్లోనూ రాణించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు శిక్షణ అందించిన పీఈటీలు సత్యం, సతీష్, జ్యోతిలను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ సునీత,మేనేజర్ శివ తదితరులు పాల్గొన్నారు.

# రేణికుంట గ్రామంలో తల్లిపాల వారోత్సవాలు



**తిమ్మాపూర్, ఆగస్టు 3( ప్రజాజ్యోతి ):-** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామంలో తల్లిపాల వారోత్సవంలో భాగంగా బాలింతల ఆరోగ్యం, పోషకాహారం, తల్లిపాల ప్రాముఖ్యతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ ఎలుక అంజనేయులు మాట్లాడుతూ, ప్రసవం అనంతరం బాలింతలు సమతుల్యమైన పోషకాహారం తీసుకోవడం ద్వారా తల్లి ఆరోగ్యంతో పాటు బిడ్డ ఎదుగుదల కూడా మెరుగుపడుతుందని, మొదటి ముర్రుపాలు తప్పకుండా పట్టించాలని మొదటి ఆరు నెలల పాటు శిశువుకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, తల్లిపాలు శిశువుకు సంపూర్ణ ఆహారమని తెలిపారు. తల్లిపాలలో ఉండే పోషకాలు శిశువు రోగనిరోధక శక్తిని పెంచి ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు దోహదపడతాయని చెప్పారు. బాలింతలు ప్రతిరోజూ పాలు, పెరుగు, గుడ్లు, పప్పుధాన్యాలు, ఆకుకూరలు, తాజా పండ్లు, రాగి, జొన్నలు, సజ్జలు వంటి పోషకాహారం తీసుకోవాలని సూచించారు. అలాగే రోజుకు తగినంత నీరు తాగడం, వైద్యులు సూచించిన ఐరన్, కాల్షియం మాత్రలను క్రమం తప్పకుండా వినియోగించడం వల్ల తల్లిపాల ఉత్పత్తి మెరుగుపడటంతో పాటు రక్తహీనత వంటి సమస్యలను నివారించవచ్చని వివరించారు. ఈ సందర్భంగా బాలింతలు , అధిక నూనె, జంక్ ఫుడ్, వైద్యుల సలహా లేకుండా ఎలాంటి మందులు వాడకూడదని సూచించారు. కుటుంబ సభ్యులు కూడా బాలింతలకు పోషకాహారం, విశ్రాంతి,మానసిక ప్రశాంతత కల్పించేలా సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఆశా కార్యకర్తలు అంగన్‌వాడీ సిబ్బంది, ఆరోగ్య శాఖ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు, వారి సేవల వల్ల తల్లులు, చిన్నారుల ఆరోగ్యం మరింత మెరుగుపడుతోందని గ్రామంలో ప్రతి తల్లి, ప్రతి శిశువు ఆరోగ్యంగా ఉండేలా అందరూ కలిసి కృషి చేయాలని సర్పంచ్ ఎలుక అంజనేయులు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎలుక అంజనేయులు వార్డు సభ్యులు బోయిని లావణ్య,కొర్రి వంశీ, కనపర్తి చంద్రశేఖర్, మాజీ వార్డు సభ్యులు బోయిని సంపత్ మండల వైద్యాధికారి జూవేరియా సూపర్వైజర్, వెంకటేశ్వరి మండల ఐ.సి.డి.ఎస్ సూపర్వైజర్ సి. హెచ్ పద్మ, ఏ.ఎన్.ఎం పద్మ అంగన్వాడి టీచర్స్ ల్యాగల స్వరూప, నల్లాల రజిత ఆశా కార్యకర్తలు ఎలుక విజయలక్ష్మి శ్వేత, కర్ర అరుణ,గర్భిణీ స్త్రీలు తల్లులు మహిళలు పాల్గొన్నారు.

# గీతాంజలి హైస్కూల్‌లో వైభవంగా బోనాల సంబరాలు



**పెద్దపల్లి, ప్రతినిధి ఆగస్టు 3 (ప్రజాజ్యోతి):** పెద్దపల్లి పట్టణంలోని శాంతినగర్‌లో గల గీతాంజలి హైస్కూల్‌లో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను సోమవారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ప్రజల ఆరాధ్య దైవమైన మహంకాళి అమ్మవారికి భక్తిశ్రద్ధలతో బోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మహంకాళి అమ్మవారు, పోతరాజు వేషధారణలో ఆకట్టుకుని వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అనంతరం పాఠశాల కరెస్పాండెంట్ శ్రీమతి రే-పాల రజిత, అకాడమిక్ డైరెక్టర్ శ్రీ రేపాల రోహిత్ సతీమణి శ్రీమతి రేపాల వర్షా, ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్, అధ్యాపక బృందం, విద్యార్థులు కలిసి డప్పు చప్పుళ్ల నడుమ పాఠశాల నుంచి స్థానిక శాంతినగర్ హనుమాన్ దేవాలయం వరకు బోనాల ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పట్ల తమ అభిమానాన్ని చాటిచెప్పారు. విద్యార్థుల్లో మన పండుగలు, ఆచారాలు, సంప్రదాయాలపై అవగాహన పెంపొందించాలనే ఉద్దేశంతో బోనాల వేడుకలను నిర్వహించినట్లు పాఠశాల యాజమాన్యం తెలిపింది. కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తిశ్రద్ధలతో కొనసాగింది.



# ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాలలో ఓరియంటేషన్ డే నిర్వహణ

## –లక్ష్యంతో చదివితే విజయం సొంతం
## – ఆచార్య డాక్టర్ సతీష్
## –క్రమశిక్షణ, పట్టుదలతో ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయి
## –దాసరి మనోహర్ రెడ్డి




**పెద్దపల్లి, ప్రతినిధి ఆగస్టు 3 (ప్రజాజ్యోతి):** పెద్దపల్లిలోని ట్రినిటీ ఇంజినీరింగ్ (అటానమస్) కళాశాల సెమినార్ హాల్లో సోమవారం ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జేఎన్టీయూహెచ్ కొండగట్టు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగాధిపతి ఆచార్య డాక్టర్ సతీష్, ట్రినిటీ విద్యాసంస్థల వ్యవస్థాపక అధ్యక్షుడు దాసరి మనోహర్ రెడ్డి, మోటివేషనల్ స్పీకర్ శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆచార్య డాక్టర్ సతీష్ మాట్లాడుతూ విద్యార్థులు స్పష్టమైన లక్ష్యంతో, క్రమశిక్షణతో చదివితే విజయం తప్పకుండా వరిస్తుందని అన్నారు. నూతన సాంకేతికతలను ఎప్పటికప్పుడు నేర్చుకుంటూ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. ప్రస్తుతం ఉద్యోగ అవకాశాలు బ్రాంచీలతో సంబంధం లేకుండా ప్రతిభ ఆధారంగా లభిస్తున్నాయని పేర్కొన్నారు. దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ క్రమశిక్షణ, పట్టుదల, కృషి ఉంటే ఉద్యోగ అవకాశాలు విద్యార్థులను వెతుక్కుంటూ వస్తాయని అన్నారు. ట్రినిటీ విద్యాసంస్థలు నాలుగు దశాబ్దాలుగా గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తూ వారి భవిష్యత్తును తీర్చిదిద్దుతున్నాయని తెలిపారు. ప్రాక్టికల్ నాలెడ్జ్, సెమినార్లు, ఇండస్ట్రియల్ విజిట్లు, క్యాంపస్ ప్లేస్‌మెంట్ల ద్వారా విద్యార్థులను పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ మణి గణేషన్ మాట్లాడుతూ వ్యవస్థాపకుడు దాసరి మనోహర్ రెడ్డి, చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి మార్గదర్శకత్వంలో కళాశాల ఎన్ఏఏసీ గుర్తింపు, అటానమస్ హోదా సాధించిందని తెలిపారు. భవిష్యత్తులో విశ్వవిద్యాలయంగా అభివృద్ధి చెందే దిశగా సంస్థ అడుగులు వేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో సురేష్, రాజిరెడ్డి, చొప్పరి వంశీ, విభాగాధిపతులు పద్మిని, స్వాతి, లక్ష్మి, ప్రభాకర్, డాక్టర్ ఆరిఫ్, అధ్యాపకులు వెంకటస్వామి, మహేందర్, రామ్మూర్తి, కొప్పుల శ్రీనివాస్, కిషన్, రవీందర్, రాజు, విజయ, చంద్రశేఖర్, భవిత, పుష్పలత, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# తల్లిపాలు బిడ్డకు అమూల్యం

## నాగారం అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు



**కొనరావుపేట, ఆగస్టు.3(ప్రజాజ్యోతి)** తల్లిపాలు బిడ్డకు అమూల్య వరమని సర్పంచ్ అప్పల నాగభూషణం అన్నారు. కోనరావుపేట మండలం నాగారం లోని అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించగ ఇట్టి కార్యక్రమానికి సర్పంచ్ అప్పల నాగభూషణం ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా తల్లిపాలు బిడ్డకు దేవుడిచ్చిన వరమని తల్లిపాలు పిల్లలకు రోగ నిరోధక టీకాలుగా ఉపయోగపడతాయని అన్నారు. పుట్టిన ప్రతి బిడ్డకు గంటలోపు ముర్రిపాలు పట్టించాలని తెలిపారు. తల్లిపాలను ఆరు నెలల వరకు తప్పనిసరిగా పట్టించాలని రెండు సంవత్సరాల వరకు ఇస్తూ అదనపు ఆహారాన్ని పిల్లలకు ఇవ్వాలని తల్లులకు వివరించారు. అనంతరం పిల్లలకు అక్షరాభ్యాసం తోపాటు అన్న ప్రసన్న కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో. ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, ఐసిడిఎస్ సూపర్వైజర్ కనకమ్మ, అంగన్వాడి టీచర్ తీగల అంజలి,ఆయమ్మ బత్తుల మరియా, ప్రైమరీ పాఠశాల ఉపాధ్యాయులు తల్లులు ,గర్భిణీలు, పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

## -: అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు
## –ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించిన అదనపు కలెక్టర్

**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు 03 ప్రజా జ్యోతి;**అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు కలెక్టరేట్ సమావేశం మందిర ంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి దరఖాసు _లను స్వీకరించారు. సుల్తానాబాద్ మండలం తొగ్రాయి గ్రామానికి చెందిన ఈదునేరు పద్మ తన భరత మరణించిన తర్వాత తన ఇద్దరు కుమారులు కోడలు అన్నం పెట్టడం లేదని తన భూమిని దౌర్జన్యంగా దున్నుకుంటున్నారని తన సంరక్షణకు చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఆర్డీవో పెద్దపల్లికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి మండలం గౌరెడ్డి పేట గ్రామానికి చెందిన పద్మ తన భూమిలో కార్పొరేషన్ బోరింగ్ మంజూరు అయిందని, తనకు ఎస్సీ కార్పొరేషన్ నుంచి విద్యుత్తులైన మోటర్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా హార్టికల్చర్ అధికారికి రాస్తూ సోలార్ పంప్ సెట్ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాలని సూచించారు. మంథని కు చెందిన ఆకుల సౌమ్య పట్టణంలోని పదవ వార్డు పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ టీచర్ పోస్ట్ తనకు కేటాయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా సంక్షేమ అధికారి కు రాస్తూ పరిశీలించి అవకాశం మేరకు చర్యలు తీసుకోవాలని అదనపు తెలిపారు. పెద్దపల్లి మండలం రంగంపల్లికి చెందిన ఎం.జయశ్రీ తను బీఎస్సీ నర్సింగ్ లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసానని, తనకు ఏదైనా ప్రభుత్వ ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న మెడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ పోస్టు భర్తీ చేయగలరని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కు రాస్తూ పరిశీలించి అవకాశం మేరకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ బి. ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.



## గ్రామపంచాయతీ భవనానికి వేసిన రంగులపై రాజకీయ వివాదం.. ముస్తాబాద్‌లో ఉద్రిక్తత



**ముస్తాబాద్, ఆగస్టు 3: ( ప్రజా జ్యోతి ):**రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ భవనానికి వేసిన రంగుల వ్యవహారం రాజకీయంగా దుమారం రేపింది. గ్రామపంచాయతీ భవనానికి అధికార పార్టీని సూచించే రంగులు వేశారంటూ ప్రతిపక్ష నాయకులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ విషయంపై గ్రామపంచాయతీ తీర్మానం చూపించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ నాయకులు గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ, ప్రభుత్వ కార్యాలయాలు రాజకీయ పార్టీలకు చెందినవి కావని, అన్ని వర్గాల ప్రజలకు చెందిన ప్రజా ఆస్తులని పేర్కొన్నారు. గ్రామపంచాయతీ తీర్మానం లేకుండా అధికార పార్టీ రంగులు వేయడం సరైంది కాదని, వెంటనే వాటిని తొలగించి నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. అదే సమయంలో అక్కడికి చేరుకున్న కాంగ్రెస్, బీజేపీ నాయకులు కూడా తమ అభిప్రాయాలను వ్యక్తం చేయడంతో మూడు పార్టీల నాయకుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. పరస్పరం ఆరోపణలు, ప్రత్యారోపణలు చేసుకోవడంతో కొంతసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. నాయకులతో మాట్లాడి శాంతించాలని సూచించడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది. ఈ ఘటనతో గ్రామపంచాయతీ కార్యాలయం పరిసరాల్లో కొంతసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొనగా, స్థానికులు ఆసక్తిగా గమనించారు. ఈ వ్యవహారంపై అధికారులు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో, గ్రామపంచాయతీ భవనానికి వేసిన రంగుల అంశంపై ఎలాంటి చర్యలు చేపడతారో వేచి చూడాల్సి ఉంది.

## మృతురాలి కుటుంబానికి5 వేలు ఆర్థిక సహాయం. సర్పంచ్ బంగారి రమేష్.

**కాల్వ శ్రీరాంపూర్ ఆగస్టు 3 (ప్రజా జ్యోతి)** కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రానికి చెందిన. దంతపల్లి ఉషారాణి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది .మృతురాలి కుటుంబాన్ని స్థానిక సర్పంచ్ బంగారి రమేష్ తో పాటు .పలువురు సోమవారం పరామర్శించి సంతాపం వెలబుచ్చారు. ఆర్థిక సహాయంగా 5 వేల రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు సోన్నాయి టెంకం శివరామకృష్ణ. ఉప సర్పంచ్ గోలి సుధాకర్. మాజీ సర్పంచ్ మాదాసి



సతీష్. మాజీ ఎంపిటిసి పొట్యా ల మొండయ్య. జనగామ అన్వేష్. తాండ్ర గోవర్ధన్. పాల్గొన్నారు.

## భావుసాయిపేట లో మొక్కల పంపిణీ కార్యక్రమం



**కోనరావుపేట, ఆగస్టు.3(ప్రజాజ్యోతి)** పచ్చదనం పెంపొందించాలనే లక్ష్యంతో మొక్కలు పంపిణీ కార్యక్రమం నిర్వహించినట్లు సర్పంచ్ షేక్ యాస్మిన్ ఫిరోజ్ పాషా , తెలిపారు.కొనరావుపేట మండలం బావుసాయిపేట గ్రామంలో మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. ప్రతి ఇంటి ముందు ఒక మొక్కను నాటి దానిని సంరక్షించి పచ్చని గ్రామ నిర్మాణానికి ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని కోరారు. గ్రామాన్ని హరిత గ్రామంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఇటువంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం గ్రామ ప్రజలు ఈ కార్యక్రమాన్ని స్వాగతించి మొక్కలను ఆనందంగా స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నవీన్, వార్డు సభ్యులు రమేష్, కార్యదర్శి రాధిక, సి ఏ బాబు, మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ భద్రతకు చేయూత..

### సీసీ కెమెరాల కోసం రూ.10 వేల విరాళం అందజేత



**ధర్మారం,ఆగస్టు3(ప్రజా జ్యోతి):** గ్రామంలో భద్రతను మరింత బలోపేతం చేసి, నేరాల నియంత్రణకు తోడ్పడేలా సీసీ కెమెరాల ఏర్పాటుకు శాయంపేట గ్రామానికి చెందిన యువకులు ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా బొల్లం శ్రీనివాస్ రూ.5,000, దయ్యాల రాకేష్ రూ.5,000 చొప్పున మొత్తం రూ.10,000లను గ్రామ పంచాయతీ ఆవరణంలో గ్రామ సర్పంచ్ కూస శ్రీవాణి,పాలకవర్గ సభ్యుల సమక్షంలో అందజేశారు.గ్రామంలో పూర్తిస్థాయిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ప్రజల భద్రతను మెరుగుపరచడమే లక్ష్యమని వారు తెలిపారు. గ్రామాభివృద్ధి,రక్షణ విషయంలో ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించి సీసీ కెమెరాల ఏర్పాటుకు విరాళాలు ఇవ్వాలని ఈ సందర్భంగా కోరారు.సమాజ సేవా దృక్పథంతో ముందుకు వచ్చి సీసీ కెమెరాల ఏర్పాటుకు ఆర్థిక సహాయం అందించిన బొల్లం శ్రీనివాస్, దయ్యాల రాకేష్‌లను గ్రామ సర్పంచ్,పాలకవర్గ సభ్యులు అభినందించి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

# పెద్దపల్లి సర్కిల్ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ల సంఘం అధ్యక్షుడిగా కృష్ణారెడ్డి



**పెద్దపల్లి, ప్రతినిధి ఆగస్టు 3 (ప్రజాజ్యోతి):** పెద్దపల్లి సర్కిల్ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా సీనియర్ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ ఏ. కృష్ణారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన సంఘం ప్రత్యేక సమావేశంలో నూతన కార్యవర్గాన్ని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.సంఘం ఉపాధ్యక్షుడిగా చెప్పాల సమ్మయ్య, ప్రధాన కార్యదర్శిగా ఎం. సుధాకర్, కోశాధికారిగా ఎన్. రాజిరెడ్డి, సంయుక్త కార్యదర్శిగా వి. శ్రీనివాస్ గౌడ్ ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా రాధయ్య, పిల్లి రాజు, ఎస్. గురువయ్య, గుమ్మడి అంజయ్య, డి. ప్రవంతి, ఎం. శంకర్ తదితరులు ఎంపికయ్యారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు ఏ. కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని, సంఘం అభివృద్ధికి సభ్యులందరినీ కలుపుకొని ముందుకు సాగుతానని తెలిపారు. తనపై విశ్వాసం ఉంచి బాధ్యతలు అప్పగించిన సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.అనంతరం నూతన కార్యవర్గ సభ్యులను సంఘం సభ్యులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.

# తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పెద్ది వెంకటేష్

### - ప్రమాణ స్వీకారం.. శుభాకాంక్షలు వెల్లువ




**పెద్దపల్లి, ప్రతినిధి ఆగస్టు 3 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పెద్దపల్లికి చెందిన సామాజిక సేవకుడు పెద్ది వెంకటేష్ నియమితులై సోమవారం జరిగిన కార్యక్రమంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా ఆర్యవైశ్య సంఘ నాయకులు, యువజన ప్రతినిధులు, సామాజికవేత్తలు, అభిమానులు ఆయనకు పూలమాలలు వేసి, శాలువాలతో సన్మానించి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ యువతను సంఘటితం చేయడంలో, సామాజిక సేవా కార్యక్రమాల్లో పెద్ది వెంకటేష్ ఎప్పటి నుంచో చురుకైన పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. రాష్ట్ర స్థాయిలో లభించిన ఈ బాధ్యతతో ఆర్యవైశ్య యువత అభ్యున్నతి, సంక్షేమం, సేవా కార్యక్రమాల విస్తరణకు మరింత కృషి చేస్తారనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పెద్ది వెంకటేష్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర ఉపాధ్యక్ష పదవిని అప్పగించిన సంఘం రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా యువతను సంఘటితం చేసి, ఆర్యవైశ్య సమాజ అభివృద్ధి, యువతలో నాయకత్వ లక్షణాల పెంపు, సేవా కార్యక్రమాల విస్తరణ కోసం అంకితభావంతో పనిచేస్తానని అన్నారు. సంఘం అభివృద్ధికి అందరి సహకారంతో ముందుకు సాగుతానని పేర్కొన్నారు.ఈ సందర్భంగా పలువురు సంఘ ప్రతినిధులు, ప్రముఖులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, కొత్త బాధ్యతల్లో విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

# అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలకు తల్లిపాల పై అవగాహన సదస్సు



**తిమ్మాపూర్, ఆగస్టు 3( ప్రజాజ్యోతి )** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం గొల్లపల్లి అంగన్వాడీ కేంద్రంలో సోమవారం గర్భిణీలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ పాశం సరోజన తల్లిపాల ప్రాముఖ్యత గురించిగర్భిణీలకు,బాలింతలకు వివరించారు. పుట్టిన వెంటనే శిశువుకు ముర్రుపాలు పట్టించడం ఎంతో అవసరమన్నారు. పుట్టిన తొలి ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని ఆమె సూచించారు.తల్లి పాలలో శిశువు ఎదుగుదలకు అవసరమైన అన్ని పోషకాలు ఉండటంతో పాటు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని,తల్లులు పోషకాహారం తీసుకోవడం ద్వారానే స్వచ్ఛమైన ఆహారం బిడ్డలకు అందుతాయని దీంతో పిల్లలు ఆరోగ్యంగా,దృఢంగా ఎదుగుతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మల్లెత్తుల స్వరూప,ఉప సర్పంచ్ నీలు కళావతి,కార్యదర్శి మంచికట్ల శారద,వార్డు మెంబర్ కొమ్మెర సాహిత్య,ఆశ వర్కర్ లలిత,గర్భవతులు, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

# 8వ వార్డులో రెండు హ్యాండ్‌బోర్ల ప్రారంభం



సుల్తానాబాద్, ఆగస్టు 3:( ప్రజా జ్యోతి) పట్టణంలోని 8వ వార్డులో త్రాగునీటి సమస్యకు పరిష్కారం చూపే లక్ష్యంతో రెండు హ్యాండ్‌బోర్లను మున్సిపల్ చైర్‌పర్సన్ బిరుదు రాధాకృష్ణ, వైస్ చైర్‌పర్సన్ అంతటి పుష్పలత పాలకవర్గ సభ్యులతో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజలకు ఎలాంటి త్రాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన మౌలిక వసతులను దశలవారీగా కల్పిస్తామని తెలిపారు. ప్రజల సమస్యలకు ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి పనులు కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి. రమేష్, స్థానిక కౌన్సిలర్ చింతల రాజు, కౌన్సిలర్లు గాజుల రాజమల్లు, ఊట్ల వరప్రదీప్, ఈర్ల శేఖర్, కూమర్, తొర్రి కొండా ప్రభాకర్, కల్వల శంకరయ్య, అమీర్ శెట్టి రాకేష్, సిద్ద తిరుపతి, గాదాసు రవీందర్, చిలుక రాజేశం, వార్డు నాయకులు, మహిళలు, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్సీ కాలనీలో సీసీ కెమెరాల ఏర్పాటు



గంగాధర ఆగస్టు 03: (ప్రజా జ్యోతి): శాంతి భద్రతలను పటిష్టం చేసేందుకు గంగాధర మండలం చెర్లపల్లి (ఆర్) గ్రామంలోని ఎస్సి కాలనీలో రెండవ వార్డు సభ్యులు గుడిసె తిరుపతి రాజ్ స్వంత నిధులతో రెండు సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడంతో సోమవారం స్థానిక సర్పంచ్ ఎట్టెపు కనుకయ్య పాలకవర్గంతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ .. గ్రామంలో జరిగే దొంగతనాలు, గొడవలు మరియు ఇతర అవాంఛనీయ సంఘటనలను అరికట్టడానికి ఈ సీసీ కెమెరాలు ఉపయోగపడతాయని అన్నారు. ప్రజల భద్రతే తమ ప్రధాన లక్ష్యమని, రాబోయే రోజుల్లో గ్రామంలోని అన్ని ప్రధాన ప్రాంతాల్లో కూడా కెమెరాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. మహిళలు, పిల్లల భద్రతకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు కావడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ, వార్డ్ సభ్యుడు తిరుపతిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నేరళ్ళ అయిలయ్య, వార్డు సభ్యులు వేల్పుల రాములు, మాంకాళి అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఆసుపత్రులు నిబంధనల మేరకే నిర్వహించాలి



## –నిత్య, ఆర్కే, విజయ ఆసుపత్రుల్లో డీఎంహెచ్‌వో డాక్టర్ వై. పవిత్ర ఆకస్మిక తనిఖీలు

పెద్దపల్లి, ప్రతినిధి ఆగస్టు 3 ప్రజా జ్యోతి: జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రులు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా సేవలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి (డీఎంహెచ్‌వో) డాక్టర్ వై. పవిత్ర సూచించారు. సోమవారం పెద్దపల్లి పట్టణంలోని నిత్య, ఆర్కే, విజయ ప్రైవేట్ ఆసుపత్రులను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రుల నిర్వహణ, రికార్డుల నిర్వహణ, రిజిస్ట్రేషన్, వైద్య సేవల ప్రమాణాలను పరిశీలించిన డీఎంహెచ్‌వో మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి ప్రైవేట్ ఆసుపత్రి తప్పనిసరిగా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఆదేశించారు. నిబంధనలను అతిక్రమిస్తూ ఆసుపత్రులు నిర్వహిస్తున్న వారిపై క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ చట్టంలోని నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆసుపత్రికి చికిత్స కోసం వచ్చే ప్రతి రోగికి వారి ఆరోగ్య పరిస్థితి, చికిత్స విధానం, అయ్యే ఖర్చులు తదితర వివరాలపై ముందుగానే పూర్తి అవగాహన కల్పించిన తర్వాతే వైద్యం అందించాలని సూచించారు. పారదర్శకతతో వైద్య సేవలు అందించడం ప్రతి ఆసుపత్రి బాధ్యత అని పేర్కొన్నారు. గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చట్టవిరుద్ధమని స్పష్టం చేసిన డాక్టర్ వై. పవిత్ర, ప్రతి గర్భిణీ స్త్రీ వివరాలను తప్పనిసరిగా ఫారం––ఎఫ్లో నమోదు చేసి, వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. పీసీపీఎన్‌డీటీ చట్టంలోని నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. తనిఖీలలో మాతా––శిశు సంరక్షణ అధికారి డాక్టర్ లక్ష్మీ భవాని, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# నడుచుకుంటూవెళ్తూగుండె పోటు తోకుప్పకూలినయువకుడు

## – వేములవాడలో పెయింటర్ దుర్గప్రసాద్ మృతి.. అంబేద్కర్ నగర్ లో విషాదం



వేములవాడ, ఆగష్టు.3:ప్రజాజ్యోతి. రోడ్డుపై నడుచుకుంటూ వెళుతుండగా ఒక్కసారిగా గుండెపోటు రావడంతో ఓ యువకుడు కుప్పకూలి మృతి చెందిన ఘటన వేములవాడ పట్టణంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని అంబేద్కర్ నగర్‌కు చెందిన కోరేపు దుర్గప్రసాద్ (31) అనే యువ కుడు ఈరోజు సోమవారం మధ్యాహ్నం తన ద్విచక్రవాహనాన్ని పట్టుకుని నడుచుకుంటూ వెళ్తుండగా హఠాత్తుగా కుప్పకూలి పోయాడు. గమనించిన చుట్టుపక్కల ప్రజలు వెంటనే స్పందించి, చికిత్స నిమిత్తం స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించారు. పరిశీలించిన వైద్యులు దుర్గప్రసాద్ అప్పటికే మృతి చెందినట్లు ధ్రువీకరించారు. వృత్తిరీత్యా పెయింటర్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్న దుర్గప్రసాద్ అకాల మరణంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. మృతునికి భార్య, ఒక కుమార్తె ఉన్నారు. కష్టపడి పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్న యువకుడు హఠాత్తుగా మృతి చెందడంతో వేములవాడలో తీవ్ర విషాదఛాయలు అలముకున్నాయి.

# ఆటోలో మరిచిపోయిన రూ.20 వేల విలువైన బ్యాగ్ అప్పగించి నిజాయితీ చాటుకున్న ఆటో డ్రైవర్




పెద్దపల్లి, ప్రతినిధి ఆగస్టు 3 ప్రజా జ్యోతి: ఆటోలో ప్రయాణికురాలు మరిచిపోయిన సుమారు రూ.20 వేల విలువైన వస్తువులు ఉన్న బ్యాగ్‌ను సురక్షితంగా యజమానికి అప్పగించి ఓ ఆటో డ్రైవర్ తన నిజాయితీని చాటుకున్నాడు. గోదావరిఖనికి చెందిన పద్మ అనే మహిళ సోమవారం పెద్దపల్లిలోని కంచి షాపింగ్ మాల్‌లో పెళ్లి సామగ్రి కొనుగోలు చేసి, సాయంత్రం సుమారు 4 గంటల సమయంలో రన్నింగ్ ఆటోలో బస్టాండ్‌కు వెళ్లారు. ఈ క్రమంలో తమ సామానుతో కూడిన బ్యాగ్‌ను ఆటోలోనే మరిచిపోయి దిగిపోయారు. కొద్దిసేపటి తర్వాత ఆటో డ్రైవర్ తుర్కల మద్దికుంట గ్రామానికి చెందిన సత్యం ఆటోలో బ్యాగ్‌ను గుర్తించాడు. వెంటనే పెద్దపల్లి టౌన్ పోలీస్ స్టేషన్‌కు చేరుకుని విషయం పోలీసులకు తెలియజేశాడు. పోలీసులు ప్రయాణికురాలిని గుర్తించి, బ్యాగ్‌ను ఆమెకు సురక్షితంగా అప్పగించారు. బ్యాగ్‌లో సుమారు రూ.20 వేల విలువైన పెళ్లి సామగ్రి ఉండగా, ఎలాంటి ఆశ లేకుండా యజమానికి చేరేలా చేసిన ఆటో డ్రైవర్ సత్యం నిజాయితీని ఎస్ఐ నరేష్ అభినందించారు. ప్రజలకు ఆదర్శంగా నిలిచే విధంగా సత్యం వ్యవహరించారని ప్రశంసించారు.

## దరఖాస్తుల పేరిట అధిక వసూళ్లపై తహసీల్దార్ దురిశెట్టి శ్రీనివాస్ సీరియస్

– జిరాక్స్ సెంటర్లు,టీ స్టాల్ అడ్డాలపై ఆకస్మిక తనిఖీలు...



ధర్మారం,ఆగస్టు 3(ప్రజా జ్యోతి): మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే అమాయక ప్రజలను లక్ష్యంగా చేసుకుని దరఖా స్తులు రాసే పేరుతో జిరాక్స్ సెంటర్ల నిర్వాహకులు,కొ ందరు ప్రైవేట్ వ్యక్తులు టీ స్టాల్లను అడ్డాలుగా మార్చుకుని, అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారన్న ఫిర్యాదులు ధర్మారం తహసీల్దార్,ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ దురిశెట్టి శ్రీనివాస్ దృష్టికి చేరడంతో ఆయన వెంటనే రంగంలోకి దిగి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.తనిఖీల్లో ప్రభుత్వ కార్యాలయాల పరిసరాల్లో జిరాక్స్ సెంటర్ల వద్ద,టీ స్టాళ్ల వద్ద అడ్డాలు ఏర్పరచుకుని ప్రజలను తమ వద్దకు రప్పించి ఒక్కో దరఖాస్తు రాసేందుకు రూ.200 నుంచి రూ.300 వరకు వసూలు చేస్తున్నట్లు గుర్తించి నట్లు సమాచారం.ప్రభుత్వ సేవల కోసం వచ్చిన ప్రజల అవస రాన్ని ఆసరాగా చేసుకుని కొందరు అక్రమంగా డబ్బులు వసూలు చేయడం తీవ్ర ఆందోళన కలిగించే విషయమని తహసీల్దార్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా దురిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుత ూ,ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలను ఎవరూ దోపిడీ చేయడానికి అవకాశం ఇవ్వబోమని స్పష్టం చేశారు.దరఖాస్తుల పేరుతో అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేసినా,ప్రజలను తప్పు దారి పట్టించినా సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అవసరమైతే పోలీసు శాఖ సహకారంతో ప్రత్యేక తనిఖీలు నిర్వహించి అక్రమ వసూళ్లకు పూర్తిస్థాయిలో అడ్డుకట్ట వేస్తామని తెలిపారు.ప్రభుత్వ సేవలు పొందేందుకు వచ్చే ప్రజలు భయపడకుండా నేరుగా సంబంధిత అధి . కారులను సంప్రదించాలని,ఎవరైనా అధిక మొత్తంలో డబ్బులు డిమాండ్ చేస్తే వెంటనే రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయాలని తహసీల్దార్ సూచించారు. ప్రజల ఫిర్యాదులపై తక్షణమే స్పందిస్తూ తనిఖీలు నిర్వహించిన తహసీల్దార్ చర్యలను పలువురు అభినందించారు.తహసిల్దార్ వెంట డిప్యూటీ తహసిల్దార్ ఉదయ్ కుమార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు నవీన్ రావు,శివ కోటేశ్వర్, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

## కోర్కల్ దాడి కేసులో ప్రధాన నిందితుడు అరెస్ట్



వీణవంక , ఆగస్టు 3 ( ప్రజాజ్యోతి ) వీణవంక పోలీస్ స్టేషన్ పరిధిలోని కోర్కల్ గ్రామంలో ఇంటి సరిహద్దు, దారి వివాదానికి సంబం ధించిన కేసులో ప్రధాన నిందితుడు కర్ర రాంగోపాల్ రెడ్డి (40)ను సోమవారం పోలీసులు అరెస్ట్ చేశారు. విచారణలో నిందితుడు తన తండ్రి గణపతి రెడ్డి, కుమారుడు కర్ర ప్రవీణ్ రెడ్డితో కలిసి ఫిర్యాదుదారురాలిపై దాడి చేయడంతో పాటు ఆమె ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించి, మెడలో ఉన్న బంగారు పుస్తెల తాడులో ఒక భాగాన్ని బలవంతంగా లాక్కున్నట్లు తేలింది అని, ని ందితుడి వద్ద నుంచి సుమారు 14 గ్రాముల బరువున్న తెగిప ోయిన బంగారు పుస్తెలతాడు భాగాన్ని పంచనామా నిర్వహి ంచి స్వాధీనం చేసుకున్నారని,అనంతరం నిందితుడిని అరెస్ట్ చేసి న్యా యస్థానం ఎదుట హాజరుపరిచినట్లు ఎస్ఐ ఆవుల తిరుపతి తెలిపారు.

# ప్రతి మండలంలో నాణ్యమైన విద్య అందేలా ఎంఈఓలు నాయకత్వం వహించాలి :

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

..వెనుకబడిన పాఠశాలలపై ప్రత్యేక దృష్టితో విద్యా ప్రమాణాలు మెరుగు పరచాలి

..విద్యాశాఖ పనితీరుపై ఎంఈఓలు, కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్లతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్




పెద్దపల్లి, ప్రతినిధి ఆగస్టు-3 ప్రజా జ్యోతి: జిల్లాలో ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందేలా మండల స్థాయిలో పకడ్బందీ ప్రణాళికతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఎంఈఓ లు, కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్లను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ) సమావేశ మందిరంలో విద్యాశాఖ పనితీరుపై మండల విద్యాధికారులు (ఎంఈఓలు), కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్లు, సంబంధిత అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పలు కీలక సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, ప్రతి చిన్నారికి మెరుగైన విద్య అందించేందుకు విద్యాశాఖలో అనేక కార్యక్రమాలు అమలవుతున్నాయని తెలిపారు. మండల స్థాయిలో విద్యా నాణ్యత పెంపునకు ఎంఈఓలు, కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్లు సమన్వయంతో పనిచేస్తూ సమర్థవంతమైన నాయకత్వం వహించాలని సూచించారు. ముఖ్యంగా వెనుకబడిన పాఠశాలలను గుర్తించి వాటిపై ప్రత్యేక దృష్టి సారించి విద్యా ప్రమాణాలను మెరుగుపర్చేందుకు కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు.ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ (ఎఫ్.ఎల్.ఎన్), ఎఫ్ఆర్ఎస్‌కు సంబంధించిన అంశాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. ఉపాధ్యాయులకు అందించిన శిక్షణ ఫలితాలు తరగతి గదిలో ప్రతిబింబించేలా పర్యవేక్షణ నిర్వహించాలని తెలిపారు.ఎంఈఓలు, కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్లు పాఠశాలలను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని, ప్రతి తనిఖీ వివరాలను నిర్దేశిత ఆన్‌లైన్ యాప్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. తనిఖీల సందర్భంగా తప్పనిసరిగా చెక్‌లిస్ట్‌ను అనుసరించాలని, ఎంఈఓలు కనీసం 45 నిమిషాల పాటు తరగతి గదిలో ఉండి బోధన విధానాన్ని పరిశీలించాలని, తమ పరిశీలన, సూచనలను యాప్‌లో నమోదు చేయాలని తెలిపారు.పాఠశాలల పరిశుభ్రత, పాఠ్యపుస్తకాలు, వర్క్‌బుక్స్, నోట్‌బుక్స్ అందుబాటులో ఉన్నాయా లేదా, వాటి వినియోగం సక్రమంగా జరుగుతోందా అనే అంశాలను పరిశీలించాలని సూచించారు. ఉపాధ్యాయుల బోధనా విధానం, విద్యార్థుల ప్రాథమిక నైపుణ్యాలను స్పాట్ అసెస్‌మెంట్ ద్వారా పరీక్షించి అవసరమైన సూచనలు ఇవ్వాలని ఆదేశించారు.ప్రాథమిక తరగతుల విద్యార్థుల చదవడం, రాయడం నైపుణ్యాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రతి విద్యార్థి ప్రాథమిక అభ్యాస సామర్థ్యాలను నిరంతరం అంచనా వేస్తూ అవసరమైన మెరుగుదల చర్యలు చేపట్టాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో పీఏం షేక్,మండల విద్యాధికారులు (ఎంఈఓలు), కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సివియమ్ అధ్యాపకురాలికి డాక్టరేట్

– గీతం యూనివర్సిటీ నుంచి ప్రతిష్టాత్మక గౌరవం

– ఫార్మాస్యూటిక్స్ పరిశోధనకు గుర్తింపు



కరీంనగర్ రూరల్, ఆగస్టు 3 (ప్రజాజ్యోతి): స్థానిక సివియమ్ కాలేజ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ అధ్యాపకురాలు డాక్టర్ పోల మాధురి ప్రతిష్టాత్మక డాక్టరేట్ పట్టా సాధించి కళాశాలకు మరోసారి గౌరవం తీసుకొచ్చారు. కళాశాలలో ఫార్మాస్యూటిక్స్ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా గత 12 సంవత్సరాలుగా సేవలందిస్తున్న ఆమె, ఫార్మాస్యూటిక్స్ రంగంలో చేసిన విశిష్ట పరిశోధనకు గుర్తింపుగా గీతం యూనివర్సిటీ, విశాఖపట్నం డాక్టరేట్‌ను ప్రదానం చేసింది.ఈ సందర్భంగా సోమవారం సివియమ్ కాలేజ్ చైర్మన్ డాక్టర్ చాట్ల శ్రీధర్ ఒక ప్రకటనలో వెల్లడించారు. ఫార్మాస్యూటిక్స్ రంగంలో వినూత్న పరిశోధనలు చేపట్టి శాస్త్రీయ అభివృద్ధికి తోడ్పడుతున్న డాక్టర్ పోల మాధురి సాధించిన ఈ ఘనత కళాశాలకు గర్వకారణమని ఆయన పేర్కొన్నారు.గీతం యూనివర్సిటీకి చెందిన ఆచార్యులు డాక్టర్ జి. వెంకట రాధ పర్యవేక్షణలో డాక్టర్ పోల మాధురి "ఫార్ములేషన్ అండ్ ఇవల్యూయేషన్ ఆఫ్ మ్యూకో అథేటివ్ బక్కల్ ఫిల్మ్స్ ఆఫ్ సెలెక్ట్ డ్రగ్స్" అనే అంశంపై విస్తృత పరిశోధన నిర్వహించారు.ఈ పరిశోధనలో ఎంపిక చేసిన ఔషధాల కోసం మ్యూకోఅథేసివ్ బక్కల్ ఫిల్మ్స్ రూపకల్పన,వాటి సామర్థ్యం, నాణ్యత, ప్రభావం వంటి అంశాలపై శాస్త్రీయ అధ్యయనం చేసి విశేష ఫలితాలు సాధించారు. ఈ పరిశోధనను పరిశీలించిన గీతం యూనివర్సిటీ ఆమెకు డాక్టరేట్ పట్టాను ప్రదానం చేసింది.డాక్టర్ పోల మాధురి సాధించిన ఈ విజయంపై సివియమ్ కాలేజ్ యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రధాన కార్యదర్శి డాక్టర్ చాట్ల శ్రీధర్, సంయుక్త కార్యదర్శి, కళాశాల ప్రిన్సిపాల్, విభాగాధిపతులు, అధ్యాపకులు ఆమెను ఘనంగా అభినందిస్తూ శాలువాతో సత్కరించి, భవిష్యత్తులో మరిన్ని పరిశోధనలు చేపట్టి ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.డాక్టర్ పోల మాధురి సాధించిన ఈ డాక్టరేట్ సివియమ్ కాలేజ్‌కు మాత్రమే కాకుండా తెలంగాణ రాష్ట్రంలోని ఫార్మాస్యూటికల్ విద్యా రంగానికి కూడా గర్వకారణమని.ఆమె పరిశోధనలు విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తాయని, భవిష్యత్తులో మరిన్ని వినూత్న పరిశోధనలకు మార్గదర్శకంగా ఉంటాయని ఆయన పేర్కొన్నారు.

# ప్రత్యేక అవసరాల పిల్లలకు మెరుగైన విద్య అందించాలి

: జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష
..క్యాడర్ ప్రత్యేక పాఠశాలలో
విద్యార్థుల సంఖ్యను 100కు పెంచాలి
..ప్రతి విద్యార్థికి దివ్యాంగ పెన్షన్, ఆధార్ కార్డు,
క్రమబద్ధమైన హాజరు ఉండేలా చర్యలు తీసుకోవాలి
..క్యాడర్ ప్రత్యేక పాఠశాల నిర్వహణపై
అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి, ప్రతినిధి ఆగస్టు-3 ప్రజా జ్యోతి:** జిల్లాలో ప్రత్యేక అవసరాల పిల్లలకు నాణ్యమైన విద్యతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పూర్తిస్థాయిలో అందేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు.ంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో క్యాడర్ (జూణా=జు) ప్రత్యేక పాఠశాల నిర్వహణపై సంబంధిత అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పలు కీలక సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, జిల్లాలో ప్రత్యేక అవసరాల పిల్లల కోసం క్యాడర్ ప్రత్యేక పాఠశాలను 2025 డిసెంబర్ 1న ప్రారంభించినట్లు తెలిపారు. ప్రస్తుతం పాఠశాలలో 45 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని, ఈ సంఖ్యను త్వరలోనే 100కు పెంచే లక్ష్యంతో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని ప్రత్యేక అవసరాల పిల్లలను గుర్తించి వారందరినీ క్యాడర్ ప్రత్యేక పాఠశాలలో చేర్పించేలా గ్రామ, మండల స్థాయిలో చర్యలు చేపట్టాలని సూచించారు.పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థికి దివ్యాంగుల పెన్షన్ అందేలా చూడాలని, ఇప్పటివరకు పెన్షన్ మంజూరు కాని విద్యార్థులు ఎవరైనా ఉంటే వెంటనే అవసరమైన చర్యలు తీసుకుని వారికి పెన్షన్ మంజూరు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రతి విద్యార్థికి ఆధార్ కార్డు తప్పనిసరిగా ఉండేలా చూడాలని, ఆధార్‌లో ఏవైనా తప్పులు లేదా సవరణలు అవసరమైతే వెంటనే పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.ప్రత్యేక అవసరాల పిల్లలకు ఒత్తిడి లేని, ఆనందదాయక మైన వాతావరణంలో బోధన అందించాలని, ఆటలు, సృజనాత్మక కా ర్యక్రమాలు, కార్యాచరణ ఆధారిత అభ్యాసం ద్వారా పిల్లల్లో నేర్చుకునే ఆసక్తిని పెంపొందించాలని కలెక్టర్ పేర్కొన్నారు.విద్యార్థుల క్రమబద్ధమైన హాజరుపై ప్రత్యేక దృష్టి సారించాలని, తల్లిదండ్రులతో నిరంతరం సంప్రదింపులు నిర్వహిస్తూ పిల్లలు ప్రతిరోజూ పాఠశాలకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రత్యేక అవసరాల పిల్లల సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని, అందుకు ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.అనంతరం తల్లిపాల వారోత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సమావేశంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి బి. ప్రకాష్, సీడీపీఓ అలేఖ్య, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం సీఎం దిష్టిబొమ్మ దగ్ధం



**జమ్మికుంట, ఆగస్టు 3 (ప్రజాజ్యోతి ):**విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ జమ్మికుంటలో బీజేపీ, యువమోర్చ ఆధ్వర్యంలో సోమవారం నిరసన చేపట్టారు. పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు, యువమోర్చ అధ్యక్షుడు తుర్పాటి శంకర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో యువమోర్చ జిల్లా అధ్యక్షుడు సంగ నరేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరెడ్ల ప్రవీణ్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల కాకపోవడంతో అనేక మంది విద్యార్థులు చదువులకు దూరమవుతున్నారని ఆరోపించారు. పెండింగ్‌లో ఉన్న రూ.15 వేల కోట్ల స్కాలర్షిప్ నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఇంజినీరింగ్ విద్యార్థులపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ, విద్యార్థులకు క్షమాపణ చెప్పాలని కోరారు. అనంతరం గాంధీ చౌరస్తాలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### జమ్మికుంట మండలంలో అక్రమ ఇసుక నిల్వల గుర్తింపు, – 20 వాహనాలకు చలాన్లు

**జమ్మికుంట, ఆగస్టు 3 (ప్రజాజ్యోతి ):** జమ్మికుంట మండలం విలాసాగర్, వావిలాల, గండ్రపల్లి గ్రామాల్లో పోలీసు శాఖ ఆధ్వ ర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. హుజూ రాబాద్ ఏసీపీ మాధవి, టౌన్ సీఐ రామకృష్ణ, పోలీసు సిబ్బంది కార్డాన్ సెర్చ్ నిర్వహించి ప్రజలకు శాంతిభద్రతలు, నేరాల నివారణపై అవగాహన కల్పించారు. తనిఖీల్లో పత్రాలు లేని 20 ద్విచక్ర వాహనాలను గుర్తించి చలాన్లు విధించారు. విలాసాగర్, వావిలాల గ్రామాల్లో అక్రమ ఇసుక నిల్వలను గుర్తించి వాటిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామాల్లో అనుమానాస్పద, అక్రమ కార్యకలాపాలపై వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.ఏసీపీ మాధవి మాట్లాడుతూ, యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, డ్రగ్స్‌తో



జీవితాలను నాశనం చేసుకోవద్దని హెచ్చరించారు. కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలు సాధించాలని, సమాజానికి ఆదర్శంగా నిలవాలని యువతకు సూచించారు. కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం ద్విచక్ర వాహనంపై హెల్మెట్ తో ప్రయాణం చేసే వాహనదారులకు శాలువ తో సన్మానించారు

# ఎల్లంపల్లి జలాలపై చర్చకు సిద్ధమా?..

– టీఆర్ఎస్ నాయకులకు సవాలు చేసిన కాంగ్రెస్ నాయకులు.
– కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో వేలకోట్లు దండుకోలేదా..?
– కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కోల రమేష్.

**రామడుగు, ఆగస్టు 3 ( ప్రజా జ్యోతి)** టిఆర్ఎస్ నాయకులు కాళేశ్వరం బాట పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కోల రమేష్ అన్నారు. సోమవారం రామడుగు మండలం లక్ష్మీపూర్ గ్రామంలోని గాయత్రి పంపు వద్ద చొప్పదండి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులతో పరిశీలించారు.అనంతరం ఈ సందర్భంగా కోల రమేష్ పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో వేలాది కోట్ల రూపాయలతో కాళేశ్వరం ప్రాజెక్టును మేడిగడ్డ వద్ద నిర్మించి కూళేశ్వరం ప్రాజెక్టుగా నామకరణం చేసుకోవాలని సూచించారు.ఆదివారం టిఆర్ఎస్ నాయకులు ఎల్లంపల్లి నంది మేడారం, లక్ష్మీపూర్ పంప్ హౌస్ లను పరిశీలించి ప్రభుత్వం మంత్రులపై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా ఖండించారు.వేలాది కోట్ల రూపాయల ప్రజల సొమ్ముతో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి లక్ష కోట్ల కమిషన్లకు కక్కుర్తి పడి దుర్వినియోగం చేశారని అన్నారు. ఆనాటి మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఎల్లంపల్లి శ్రీపాద ప్రాజెక్టు ఇందిరమ్మ వరద కాలువ నిర్మించింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు.. గోదావరి వరద జలాలు ఎల్లంపల్లి కి వస్తుంటే కాళేశ్వరం మేడిగడ్డ అన్నారం సుందిళ్ల నుండి గ్రావిటీ ద్వారా నీళ్లు ఎల్లం పెల్లికి వస్తున్నాయని విషపు వార్తలు ప్రజలకు ప్రచారం చేస్తున్నారని అన్నారు.. కాళేశ్వరం ప్రాజెక్టు కట్టిన చోటికి వెళ్లకుండా ఎల్లంపల్లి నంది మేడారం గాయత్రి పంప్ హౌస్ల వద్దకు వచ్చి టిఆర్ఎస్ నాయకులు వెళ్లడం ఏంటని ప్రశ్నించారు.. కాళేశ్వరం కట్టిన కన్నెపల్లి పంప్ హౌస్ వద్దకు మేము కాంగ్రెస్ పార్టీ నాయకులం రావడం సిద్ధంగా ఉన్నామని మీరు ఎప్పుడు వస్తారో దమ్ముంటే పత్రికా ముఖంగా రావాలని సవాల్ విసిరారు. నాటి నుండి నేటి వరకు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇందిరమ్మ హాయంలో శ్రీరామ్ సాగర్ వైయస్ హాయంలో ఎల్లంపల్లి ఇందిరమ్మ వరద కాలువ లాంటి ప్రాజెక్టులను పూర్తిచేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేనని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండున్నర ఏళ్లలో రైతుల పంటలు ఒక్క మడి కూడా ఎండ లేదని అన్నారు కాళేశ్వరం పేరుతో వేలాది కోట్ల రూపాయలను కమిషన్ల కక్కుర్తి కోసమే నిర్మించారని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను అప్పటి బి ఆర్ ఎస్ ప్రభుత్వంను దుయ్యబట్టారు. మరోసారి ఎల్లంపల్లి జలాలపై అసత్యపు వార్తలను ప్రచారం చేస్తే ప్రజల ముందే టిఆర్ఎస్ నాయకులకు దేహశుద్ధి తప్పదని హెచ్చరించారు.

### జమ్మికుంట బీసీ హాస్టల్ సమస్యలు పరిష్కరించాలి
– ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు లద్దునూరి విష్ణు



**జమ్మికుంట, ఆగస్టు 3 ( ప్రజాజ్యోతి ):**జమ్మికుంట బీసీ హాస్టల్‌ను ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు లద్దునూరి విష్ణు సందర్శించి విద్యార్థుల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వాలు మారుతున్నా హాస్టల్ అభివృద్ధిని పా లకులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. వర్షాకాలంలో వి ద్యార్థులకు ఇబ్బందులు లేకుండా మౌలిక సదుపాయాలు కల్పిం చాలని, పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలు పెంచాలని, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సన్నీ, అవినాష్ పాల్గొన్నారు.

# స్థానిక యువతకు ఉపాధి కల్పించే అభివృద్ధి, పెట్టుబడులే ప్రభుత్వ లక్ష్యం

- పరిశ్రమలకు అవసరమైన విద్యుత్, నీరు, మౌలిక వసతులు ప్రభుత్వం కల్పిస్తుం
- అభివృద్ధి పనులు నాణ్యతతో, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసన వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



మంథని, ఆగస్టు 03 (ప్రజాజ్యోతి): ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడంతో పాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు సృష్టించే అభివృద్ధి కార్యక్రమాలను నాణ్యతతో, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసన వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. సోమవారం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి మంథని పట్టణంలో విస్తృతంగా పర్యటించారు. పర్యటనలో భాగంగా శివకిరణ్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన 'మన ఊరు--మన కోచింగ్ సెంటర్' ఉచిత కానిస్టేబుల్, ఎస్సై కోచింగ్ సెంటర్‌ను ప్రారంభించారు. అనంతరం ఎస్ఎల్‌బీ గార్డెన్‌లో టీ వర్క్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన పాఠశాల విద్యార్థుల క్రీడా పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం చేసి ఉచిత హెల్మెట్లను పంపిణీ చేశారు. మంథని క్యాంపు కార్యాలయంలో హిందుస్థాన్ కోకాకోలా ఎంపీ బెవరేజెస్, ఇతర పరిశ్రమల ప్రతినిధులు, జిల్లా కలెక్టర్, అధికారులతో కలిసి పరిశ్రమల అభివృద్ధి అంశాలపై సమీక్ష నిర్వహించారు. అనంతరం హిందుస్థాన్ కోకాకోలా బెవరేజెస్ సంస్థ సీఎస్ఆర్ కార్యక్రమం 'ప్రాజెక్ట్ షైన్' కింద చేపడుతున్న బొక్కలవాగు చెక్‌డ్యామ్ అప్‌గ్రేడేషన్, సుందరీకరణ పనులకు శంకుస్థాపన చేశారు. ప్రభుత్వ సివిల్ ఆసుపత్రిలో నూతన డెవలప్‌మెంట్ కమిటీ సమావేశంలో పాల్గొని వైద్య సేవల అభివృద్ధిపై సమీక్ష నిర్వహించారు. రత్నాపూర్ గ్రామంలో ప్రతిపాదిత కోకాకోలా పరిశ్రమ ఏర్పాటుకు ఎంపిక చేసిన స్థలాన్ని పరిశీలించారు.

**- ఉద్యోగం సాధించే వరకు అండగా ఉంటుంది**

'మన ఊరు--మన కోచింగ్ సెంటర్' ప్రారంభోత్సవంలో మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇప్పటికే 70 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసిందని, ప్రస్తుతం మరో 7 వేలకుపైగా పోలీస్ ఉద్యోగాల భర్తీ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. ఈ అవకాశాన్ని యువత పూర్తిగా వినియోగించుకోవాలని, రాబోయే మూడు నెలలు జీవితాన్ని మార్చే కాలంగా భావించి స్పష్టమైన లక్ష్యంతో సిద్ధం కావాలని సూచించారు. కోచింగ్ సెంటర్‌లో అత్యుత్తమ శిక్షణతో పాటు అవసరమైన పుస్తకాలు, స్టడీ మెటీరియల్, వసతి, భోజన సౌకర్యాలను పూర్తిగా ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. ప్రతిరోజూ కనీసం 15 గంటలు క్రమశిక్షణతో చదివి ఉద్యోగం సాధించడమే లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు. విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించడం వరకు తన బాధ్యత అని, ఉద్యోగం సాధించడం మాత్రం వారి సంకల్పం, కష్టపడే తత్వంపైనే ఆధారపడి ఉంటుందని మంత్రి పేర్కొన్నారు. తాను దారి చూపగలనని, కానీ విజయాన్ని అందుకునేది వారి కృషి ద్వారానేనని అన్నారు. వచ్చే మూడు నెలలు ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ, మంచి ఆలోచనలతో, క్రమశిక్షణతో చదివి ఉద్యోగం సాధిస్తే వారి కుటుంబాల్లో ఆనందం నింపినట్లవుతుందని, అదే తనకు నిజమైన సంతృప్తి అని తెలిపారు.

**- పరిశ్రమలకు ప్రభుత్వం పూర్తి సహకారం**

మంథని క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, హిందుస్థాన్ కోకాకోలా బెవరేజెస్ ప్రతినిధులు, ఇతర పరిశ్రమల ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్షలో మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ పరిశ్రమల స్థాపనకు రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని స్పష్టం చేశారు. పరిశ్రమలకు అవసరమైన విద్యుత్, నీరు, రహదారులు, ఇతర మౌలిక వసతులు అన్నింటినీ ప్రభుత్వం కల్పిస్తుందని తెలిపారు. రాష్ట్రానికి మరిన్ని నాణ్యమైన పెట్టుబడులు రావడం, స్థానిక యువతకు అధిక ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.




## వైద్యాధికారిని కలిసిన సమాచార హక్కు కమిటీ సభ్యులు



తిమ్మాపూర్, ఆగస్టు 3( ప్రజాజ్యోతి ) కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారి వైద్యులు ఎండి సల్మాన్ ను 2005సమాచార హక్కు చట్టం సాధన కమిటీ సభ్యులు సోమవారం కలిశారు. రానున్న రోజుల్లో ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా పరిశుభ్రత, శానిటైజేషన్ లో జాగ్రత్తలు, అవసరమైన మందులతో పాటు సిబ్బందిని అందుబాటులో ఉంచాలని వైద్యాధికారిని సభ్యులు కోరారు. ఆస్పత్రిలో ఎలాంటి ప్రధాన సమస్యలు లేవు కానీ మండలంలో 8 సబ్ సెంటర్లు ఉండగా కొండపల్కల, గంగిపల్లి,ఈదుల గట్టేపల్లిలో గ్రామానికి ఒక్కటి చొప్పున ఏన్ఎం పోస్టు లు ఖాళీ ఉన్నట్లు వైద్యాధికారి తెలిపారు.కమిటీ జిల్లా కన్వీనర్ బండ నరేందర్, మండలాధ్యక్షుడు బల్ల నాగరాజు ముదిరాజ్, ఉపాధ్యక్షుడు కనుకుంట్ల సురేష్,కాట్రపల్లి గ్రామాధ్యక్షుడు మాదుగుల రాజు, శ్రీనివాస్ నగర్ అధ్యక్షుడు అనవేని చంద్రశే ఖర్, ఊటూరు గ్రామాధ్యక్షుడు చెంగ శ్రీధర్ రెడ్డి, సభ్యులు ఏ సురేష్, శ్రీను ఏ సంపత్, హరీష్, రాకేష్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మున్నూరుకాపుసత్రంఅదనపుగదులుప్రారంభోత్సవ ముకు వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్,ఆది శ్రీనివాస్ నుఆహ్వానించినకొండ.దేవయ్య



**వేములవాడ,ఆగస్టు.3:ప్రజాజ్యోతి.** వేములవాడ శ్రీ రాజరాజేశ్వరి మున్నూరు కాపు సత్రం గదులు ప్రారంభోత్సవం కొరకు వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను ఆహ్వానించిన మున్నూరు కాపు సత్రం అధ్యక్షులు, రాష్ట్ర మున్నూరు కాపు అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్ సోమవారం రోజున వేములవాడ పట్టణంలో వేములవాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గారిని కలిసి ఆహ్వానించిన కొండ దేవయ్య పటేల్ మున్నూరు కాపుల ఆత్మగౌరవ కొరకు గత 25 సంవత్సరాలుగా అన్ని విడిచిపెట్టి కష్టపడి మునుకాపుల సహాయ సహకారాలతో సత్రం నిర్మాణం చేసి మున్నూరు కాపులందరినీ రాష్ట్రంలో ఏకతాటిపైకి తెచ్చి ఆత్మగౌరవానికి ప్రత్యేకము గా పోరాటాలు చేయుచు అందర్నీ ముందుండి నడిపించుచు ఈరోజు ఇంకా అభివృద్ధి చెందుట కొరకు రాజరాజేశ్వర స్వామి ఆశీస్సులతో సత్రమును అభివృద్ధి చేసి మున్నూరు కాపులు రాష్ట్రం నలుమూలల నుండి వచ్చి దర్శనం చేయుటకు వీలుగా వసతి గదులు సౌకర్యంగా ఉండుటకు దాతల సహకారంతోనే అభివృద్ధి చేయుచున్నాను మున్నూరుకాపుల సహాయ సహకారాలతోముందుండిపనిచేయుచున్నాను మా అదృష్టం కొద్దీ మా వేములవాడ ఎమ్మెల్యేగా మున్నూరు కాపు ము ద్దుబిడ్డ ఆది శ్రీనివాస్ గెలవడం మా అదృష్టంగా భావిస్తున్నాము వారి సహాయ సహకారము తోని ఇంకా సత్రమును అభివృద్ధి చేయుటకు కృషి చేస్తున్నాము ఈ కార్యక్రమంలో నామాల. పోశెట్టి పటేల్, జిల్లా ఉపా ధ్యక్షులు , కూరగాయల. మల్లేశం, సత్రం డైరెక్టర్, పోన్నెట్టి.శంకర్ పటేల్, జిల్లా ప్రధాన కార్యదర్శి , కోయిని.బాలయ్య పటేల్,మున్నూరు కాపు సంఘము వేములవాడ పట్టణ అధ్యక్షులు,ఇప్పపూల. అజయ్ పటేల్, కౌన్సిలర్,వేములవాడ ఉమ్మడి మున్నూరు కాపు సంఘము అధ్యక్షులు , తోట.రాజు పటేల్ కౌన్సిలర్, మున్నూరు కాపు జిల్లా నాయకులు ,బొప్ప. బిక్షపతి పటేల్ ,జిల్లా ప్రచార కార్యదర్శి, సారా. శ్రీనివాస్ పటేల్, మున్నూరు కాపు పటేల్ సంఘము నియోజకవర్గం అధ్యక్షులు, బొందిలా. మహేష్, ఉమ్మడి వేములవాడ పట్టణం సంఘము ప్రధాన కార్యదర్శి, ససాల. రాజారామ్ పటేల్, జిల్లా కాపు నాయకులు, చింతపంటి. లక్ష్మిరాజం పటేల్, జిల్లా మున్నూరు కాపు నాయకులు, గోలి. తిరుపతి పటేల్, జిల్లా కార్యవర్గ సభ్యులు,చింతపంటి. వెంకటేష్ పటేల్ పటేల్ సంఘము నాయకులు పాల్గొన్నారు.

# రాజేందర్ రెడ్డి కుటుంబానికి ప్రభుత్వం కోటి నష్టపరిహారం చెల్లించాలి :గోపగోని నవీన్ గౌడ్

**తిమ్మాపూర్, ఆగస్టు 3( ప్రజాజ్యోతి )** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ ఎం డి కాలని లోని ఎమ్మెల్యే భవన్ లో ఇటీవల ఆత్మాహత్య చేసుకుని మృతి చెందిన గుండ్లపల్లి మాజీ సర్పంచ్ సమత భర్త బేతెల్లి రాజేందర్ రెడ్డి కుటుంబానికి ప్రభుత్వం నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేస్తూ కరీంనగర్ జిల్లా మానకొండూర్ నియోజకవర్గ గౌడ సంఘం ఇంచార్జీ గోపగోని నవీన్ గౌడ్ ఒక ప్రకటన విడుదల చేశారు.ఎమ్మెల్యే పిఏ, గుండ్లపల్లికి చెందిన మురళీధర్ రెడ్డి తనను వేదింపులకు గురిచేస్తూ కొంతమందితో దాడీ చేయించాడంటూ గతనెల 14న రాజేందర్ రెడ్డి ఎల్ఎండీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకుని ఆత్మహత్యకు పాల్పడి చికిత్స పొందుతూ మృతి చెందడం బాదాకమని ఆవేదన వ్యక్తంచేశారు.తన భర్త మృతికి కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ భార్య సమత, కుటుంబీకులు, గ్రామస్తులు రహదారిపై ఆందోళన చేయగా కారకులను అరెస్టు చేస్తామని హామీ ఇచ్చిన ఏసిపి ఇన్నిరోజులు గడుస్తున్నా ఎందుకు వాళ్ళను పట్టుకోవడంలేదని ప్రశ్నించారు.ఎమ్మెల్యే పిఏ వేదింపుల కారణంగా ఇంటి పెద్ద దిక్కును కోల్పోయిన రాజేందర్ రెడ్డి కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే కోటి రూపాయల నష్టపరిహారం అందించి మృతికి కారకులైన వారికి శిక్షపడేలా చర్యలు తీసుకోవాలని నవీన్ గౌడ్ ప్రకటన ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



# నంది మేడారం పంప్‌హౌస్ వద్ద కాంగ్రెస్ పాలాభిషేకం

- కాళేశ్వరంనీళ్లు కావు, ఎస్సారెస్పీ నీళ్లు బిఆర్ఎస్ నాయకులకు హితువు
- నంది మేడారం పంప్‌హౌస్ వద్ద బీఆర్ఎస్‌పై కాంగ్రెస్ నిరసన



**ధర్మారం,ఆగస్టు3(ప్రజా జ్యోతి):**ధర్మారం మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు కార్లు,ద్విచక్ర వాహనాలతో నంది పంపు హౌస్ వద్దకు భారీ ర్యాలీ నిర్వహించారు.ఎల్లంపల్లి ప్రాజెక్టు, నియోజకవర్గ అభివృద్ధిపై బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న అసత్య ప్రచారాన్ని నిరసిస్తూ సోమవారం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నంది మేడారం పంప్‌హౌస్ వద్ద ముఖ్యమంత్రి,రాష్ట్ర మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ, రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,మంత్రులు వరుణ యాగం చేశారు. కాబట్టి వర్షాలు సమృద్ధిగా కురిసాయని అన్నారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణతో ముందుకు సాగుతోందని,నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు.నంది పంప్‌హౌస్ ద్వారా నంది మేడారం చెరువుకు సరఫరా అవుతున్న నీరు కూడా ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచే వస్తోందని వారు తెలిపారు.ఈ వాస్తవాన్ని విస్మరించి ఎల్లంపల్లి నీటిని కాళేశ్వరం నీరుగా ప్రచారం చేస్తూ బీఆర్ఎస్ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.కాళేశ్వరం పేరుతో అసత్య ప్రచారాలు చేయడం ప్రజలను మభ్యపెట్టడమేనని విమర్శించారు.ఎల్లంపల్లి ప్రాజెక్టు నీటిని కాళేశ్వరం నీరుగా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు కొప్పుల ఈశ్వర్,జీవన్ రెడ్డి తమ వ్యాఖ్యలపై ఆత్మపరిశీలన చేసుకోవాలని కాంగ్రెస్ నాయకులు సూచించారు. ప్రజలకు వాస్తవాలు తెలుసునని, అభివృద్ధి కార్యక్రమాలే కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని అన్నారు.రాజకీయ ప్రయోజనాల కోసం తప్పుడు ప్రచారాలకు పాల్పడకుండా ప్రజా సమస్యలపై నిర్మాణాత్మకంగా స్పందించాలని బీఆర్ఎస్ నాయకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా డీసీసీ ప్రధాన కార్యదర్శి, ధర్మారం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి,డిసిసి కార్యదర్శి కొత్త నరసింహులు,ఏఎంసీ చైర్మన్ రూప్ల నాయక్,మాజీ ఎంపీపీ కొడారి హనుమయ్య,యూత్ అధ్యక్షులు సోగాల తిరుపతి,పట్టణ ప్రధాన కార్యదర్శి ఓరెమ్ చిరంజీవి, నాయకులు ప్రదీప్ రెడ్డి,కాడే సూర్యనారా యణ ,నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మండలాల అధ్యక్షులు, ఏఎంసీ చైర్మన్ లు, డైరెక్టర్లు ప్రజా ప్రతినిధులు నాయకులు, ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# డాక్టర్ ఆఫీజా ఆధ్వర్యంలో కేజీబీవీ విద్యార్థినులకు హెచ్‌పీవీ టీకాలు



**ముస్తాబాద్, ఆగస్టు 3 ( ప్రజా జ్యోతి ):**రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలోని పోతుగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ముస్తాబాద్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో చదువుతున్న 14 సంవత్సరాల విద్యార్థినులకు సోమవారం హెచ్‌పీవీ (హ్యూమన్ పాపిలోమా వైరస్) వ్యాక్సిన్‌ను అందజేశారు. ఈ కార్యక్రమాన్ని పోతుగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఆఫీజా పర్యవేక్షణలో విజయవంతంగా నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ ఆఫీజా మాట్లాడుతూ, హెచ్‌పీవీ వ్యాక్సిన్ బాలికలను భవిష్యత్తులో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ వంటి ప్రమాదకరమైన వ్యాధుల నుంచి రక్షించడంలో అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఈ టీకా కార్యక్రమాన్ని అర్హులైన ప్రతి బాలిక సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.వ్యాక్సినేషన్‌కు ముందు విద్యార్థినులకు టీకా వల్ల కలిగే ప్రయోజనాలు, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాల్సిన అవసరం, ఆరోగ్య సంరక్షణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్య సిబ్బంది అవగాహన కల్పించారు. అనంతరం అర్హులైన 14 సంవత్సరాల బాలికలకు అన్ని వైద్య ప్రమాణాలను పాటిస్తూ సురక్షితంగా హెచ్‌పీవీ టీకాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, కేజీబీవీ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి సహకరించాలని వైద్యాధికారులు పిలుపునిచ్చారు.

# తల్లిపాల వారోత్సవాలు

## మరియు బాలామృతం పంపిణీ కార్యక్రమం



**గొల్లపెల్లి ఆగష్టు 3 ప్రజాజ్యోతి** గొల్లపెల్లి మండలం రాఘవపట్నం గ్రామం లో స్థానిక అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు మరియు బాలామృతం పంపిణీ కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించబడింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ కాసారపు భవాని అరవింద్ గౌడ్ హాజరయ్యారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ చిన్నపిల్లలకు తల్లిపాలు అమృతం లాంటివని బిడ్డ శారీరక మానసిక ఎదుగుదలకు తల్లి పాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు ప్రతి ఒక్కరూ అంగన్వాడీ సేవలపై అవగాహన పెంచుకొని పిల్లల ఆరోగ్య రక్షణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు అనంతరం పిల్లలకు తల్లులకు బాలామృతం ప్యాకెట్లను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ఎస్ రమాదేవి ఏ ఎన్ ఎం బుజ్జమ్మ ఆ శా వర్కర్లు మల్లేశ్వరి వార్డు సభ్యులు ఎం మేఘన పాల్గొన్నారు

## మత్తు పదార్థాల విక్రేతలపై కఠిన చర్యలు తప్పవు :ఎస్సై నరేష్ కుమార్

### --డాగ్ స్క్వాడ్‌తో ఆకస్మిక తనిఖీలు




కొడిమ్యాల,ఆగస్ట్ 03,(ప్రజాజ్యోతి): మత్తు పదార్థాలు విక్రయించే వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్సై నరేష్‌కుమార్ హెచ్చరించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నిషేధిత మత్తు పదార్థాలు, గంజాయి వంటి నార్కోటిక్ పదార్థాల నిర్మూలనలో భాగంగా మండలంలోని వివిధ గ్రామాల్లో సోమవారం డాగ్ స్క్వాడ్ సహాయంతో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. గంజాయి, మత్తును కలిగించే నిషేధిత పదార్థాలు ఎక్కడైనా నిల్వ ఉంచారా లేదా విక్రయిస్తున్నారా అనే అనుమానంతో పలు దుకాణాలు, అనుమానాస్పద ప్రాంతాలను డాగ్ స్క్వాడ్‌తో క్షుణ్ణంగా తనిఖీ చేసినట్లు తెలిపారు. మత్తు పదార్థాల అక్రమ విక్రయాలు, రవాణాపై పోలీసు శాఖ నిరంతరం నిఘా కొనసాగిస్తోందని ఎస్సై పేర్కొన్నారు. నిషేధిత మత్తు పదార్థాలు ఎక్కడైనా కనిపించినా లేదా వాటి విక్రయాలకు సంబంధించిన సమాచారం తెలిసినా పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలన్నారు.

## మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి

### – ప్రిన్సిపాల్ డా. నరసింహ




కొడిమ్యాల,ఆగస్ట్ 03,(ప్రజాజ్యోతి): మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని జేఎన్‌టీయూహెచ్ కళాశాల ప్రిన్సిపాల్ డా.జి.నరసింహ అన్నారు. మండలంలోని నాచుపల్లి జేఎన్‌టీయూహెచ్ ఇంజినీరింగ్ కళాశాలలో సోమవారం 'నషా ముక్త్ యువ--వికసిత్ భారత్' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మాదకద్రవ్యాల వినియోగం వ్యక్తిగత జీవితం, కుటుంబం, సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. యువత ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకుని మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు.నెహ్రూ యువ కేంద్రం కరీంనగర్ యూత్ ఆఫీసర్ తిరుపతిరెడ్డి మాట్లాడుతూ మాదకద్రవ్యాల నిర్మూలనపై యువతలో అవగాహన పెంపొందించడం అవసరమన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మత్తు వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించి, అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రాం అధికారులు ప్రవీణ్ కుమార్,డాక్టర్ సంగీత,అధ్యాపకులు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే పరమావధి: ఎస్పీ అశోక్ కుమార్

- గ్రీవెన్స్ డేలో బాధితుల నుంచి ఫిర్యాదుల స్వీకరణ
- 26 మంది అర్జీదారులతో ముఖాముఖి
- సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు ఆదేశం



జగిత్యాల టౌన్, ఆగస్టు 3 (ప్రజా జ్యోతి): జిల్లా ప్రజలకు పోలీసు సేవలను మరింత చేరువ చేస్తూ, బాధితుల సమస్యలను నేరుగా తెలుసుకొని త్వరితగతిన పరిష్కరించడమే లక్ష్యంగా జగిత్యాల జిల్లా పోలీసు శాఖ పనిచేస్తోందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఐపీఎస్ స్పష్టం చేశారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే (ప్రజావాణి) కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి బాధితులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీ స్వయంగా బాధితుల వద్దకు వెళ్లి, సుమారు 26 మంది అర్జీదారులతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను వివరంగా అడిగి తెలుసుకున్నారు .గ్రీవెన్స్ డేలో భాగంగా బాధితులు సమర్పించిన అర్జీలను, సంబంధిత పత్రాలను ఎస్పీ క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రతి ఫిర్యాదును న్యాయబద్ధంగా, అత్యంత పారదర్శకంగా విచారించి బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా చూడాలని సంబంధిత పోలీసు అధికారులను ఫోన్ ద్వారా ఆదేశించారు. చట్ట పరిధిలో పరిష్కరించగల సమస్యలను ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే కొలిక్కి తీసుకురావాలని, విచారణ ప్రక్రియలో ఎలాంటి లోపాలు ఉండకూడదని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ.. జగిత్యాల జిల్లా పోలీసు శాఖ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన సేవలను అందించేందుకు కట్టుబడి ఉందన్నారు. బాధితుల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును బాధ్యతాయుతంగా స్వీకరించి, వారికి న్యాయం చేసేందుకు నిరంతరం కృషి చేస్తామని ఆయన పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

## విద్యార్థుల మృతి అత్యంత విషాదకరం..

### జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ డ జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

### ఘటనపై సమగ్ర విచారణకు ఆదేశాలు

### బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుంది

### ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన జిల్లా కలెక్టర్ జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్



జగిత్యాల, ఆగస్టు-3, ప్రజాజ్యోతి.మల్యాల మండలంలోని ఎంపీపీఎస్ ఒడ్డెర కాలనీ పాఠశాలలో చదువుతూ సమీకృత బాలుర వసతి గృహంలో ఉంటున్న ఇద్దరు విద్యార్థులు ప్రమాదవశాత్తు కుంటలో పడి మృతి చెందడం అత్యంత విషాదకరమని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అన్నారు.సోమవారం జగిత్యాల ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని సందర్శించిన జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మృత విద్యార్థుల కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఘటనపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి పలు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ, మల్యాలలోని ఎంపీపీఎస్ ఒడ్డెర కాలనీ పాఠశాలలో చదువుతున్న ఇద్దరు విద్యార్థులు విరామ సమయంలో ఎవరికి సమాచారం ఇవ్వకుండా పాఠశాల ఆవరణ నుంచి బయటకు వెళ్లినట్లు తెలిపారు. కొంతసేపటి తర్వాత వారు పాఠశాలకు తిరిగి రాకపోవడంతో ప్రధానోపాధ్యాయుడు, హాస్టల్ వార్డెన్, ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు గాలింపు చర్యలు చేపట్టారని చెప్పారు.గాలింపు సందర్భంగా పాఠశాల, హాస్టల్‌కు సమీపంలోని కొత్తకుంట వద్ద విద్యార్థుల దుస్తులు కనిపించడంతో వెంటనే పోలీసులకు సమాచారం అందించామని తెలిపారు. అనంతరం పోలీసు శాఖ, మత్స్యశాఖ ఆధ్వర్యంలో గజ ఈతగాళ్లతో కలిసి కుంటలో గాలింపు చేపట్టగా, దురదృష్టవశాత్తు ఇద్దరు విద్యార్థులు మృతి చెందినట్లు గుర్తించి మృతదేహాలను వెలికితీసినట్లు తెలిపారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం జగిత్యాల ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి తరలించినట్లు చెప్పారు. ఈ ఘటనపై అన్ని కోణాల్లో సమగ్ర విచారణ నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్, సంఘటనకు దారితీసిన పరిస్థితులను పూర్తిస్థాయిలో పరిశీలించి నివేదిక సమర్పించాలని సూచించారు. విచారణలో ఎవరి నిర్లక్ష్యం ఉన్నా నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని, ప్రభుత్వం తరఫున అందాల్సిన సహాయాన్ని అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.అనంతరం జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ ఘటన అత్యంత బాధాకరమని పేర్కొన్న ఆయన, విచారణలో విధుల్లో నిర్లక్ష్యం తేలితే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ముఖ్యమంత్రి, రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లి బాధిత కుటుంబాలకు న్యాయం జరిగేలా చర్యలు చేపడతామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ వెల్ఫేర్ అధికారి రాజకుమార్, డి ఈ ఓ రాము, ఇతర 2అధికారులు, పోలీసు అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.